

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

బుధవారం 4 సెప్టెంబర్ 2024

## పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్

- డార్మెటరీ ఉరువకుండా రిపేర్ చేయించా.
- పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- క్రమశిక్షణగా చదివి ఉన్నతంగా ఎదగాలి.



వివరాలు 5లో

## భిన్నత్వంలో ఏకత్వంలో పండుగలు నిర్వహించుకోవాలి

ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి

సంగారెడ్డి డిఎస్పి సత్తాయ్య




వివరాలు 4లో

## నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు పొందాలి.
- ఆన్లైన్లో పర్మిషన్ తీసుకుంటే భద్రత కల్పించబడింది.

: సిపి అనురాధ



వివరాలు 3లో

## జూనియర్లపై దాడి ఘటనపై... డీఎస్పీ విచారణ..!

తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి గురుకుల పాఠశాలపై విచారణ



తూప్రాన్, మేజర్ న్యూస్ : తూప్రాన్ బాలుర గురుకుల పాఠశాలలో సోమవారం వెలుగులోకి వచ్చిన జూనియర్ విద్యార్థులపై దాడి ఘటనపై మంగళవారం తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి విచారణ చేపట్టారు. స్కూల్లో భోధన సిబ్బందిని,విద్యార్థుల పేరెంట్స్ ను సమావేశపరిచి స్కూల్లో తరచు జరుగుతున్న దాడుల ఘటనల గురించి ఆరా తీశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డీఎస్పీ ప్రిన్సిపాల్, అధ్యాపకులకు సూచించారు.ఆయన వెంట స్థానిక సీ ఐ రంగ క్రిష్ణ,ఎస్. ఐ శివానందం కూడా ఉన్నారు.

## పట్టణంలో పలు ప్రాంతాలను పర్యటించిన మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్

- యజమానులకు నోటీసులు జారీ చేయాలి.
- పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత.
- పొడి చెత్తను వెంటనే కంప్రెషర్ చేసి తరలించాలి.
- రోడ్డు పక్కన చెత్తను వెంటనే తొలగించాలి.
- బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదు.
- శిధిలావస్థ గృహాలలో నివాసం ఉండరాదు.
- సంరక్షిత ప్రాంతాలకు తరలించాలి.
- మురికి కాలువల్లో చెత్త, ప్లాస్టిక్ బాటిల్స్, సిల్ట్ వేయరాదు.
- గుర్రపు డెక్క తొలగింపు.



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పట్టణంలో పలు ప్రాంతాలను పర్యటించే కార్యక్రమంలో భాగంగా మంగళ వారం రోజున మునిసిపల్ కమీషనర్ 3 వార్డులో పర్యటిస్తు ఖాళీ స్థలాల్లో చెత్త వేసి ఉండడం, పిచ్చి చెట్లు ఉండడం గమనించి వెంటనే సంబంధిత ఖాళీ స్థలం యజమానులకు నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆయన ఆదేశించారు. వార్డులో ఏపుగా పెరిగినటువంటి చెట్ల కొమ్మని కత్తిరించాలని సూచించారు. హౌసింగ్ బోర్డు వద్ద గల మిడిల్ ట్రాన్ఫర్ స్టేషన్ లో ఎక్కువ మోతాదులో ఉన్నటువంటి పొడి చెత్త వెంటనే కంప్రెసర్ చేసి తరలించాలని ఐ టి సి వారిని ఆదేశించారు. కెసిఆర్ నగర్ రెండు పడక గదుల వద్ద రోడ్డు పక్కన వేసినటువంటి చెత్తను వెంటనే తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. చెత్త వేస్తున్న వారిని గుర్తించాలని బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేయకుండా చూడాలన్నారు.చెత్త వాహనానికి తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేసి ఇస్తున్నారా లేదా అని వాహనం వెంట వెళ్లి తనిఖీ చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పరిశీలించారు. కోమటి చెరువు వద్ద గల ప్రభుత్వ ఆసుపత్రిలో వెలువడే హానికర చెత్తను మున్సిపల్ చెత్త వాహానానికి గాని పట్టణ శివారు బహిరంగ ప్రాంతాల్లో గాని వేయకూడదని తప్పనిసరిగా ధర్మ ఏజెన్సీ వారికి మాత్రం అందజేయాలని సూచించారు. 6 వ వార్డులో శిధిలావస్థకు చేరిన గృహాలను పరిశీలించి వర్షాకాలం దృష్ట్యా శిథిలావస్థకు చేరిన గృహాలలో నివాసం ఉండకూడదని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు.

వివరాలు 2లో

# జాయింట్ సర్వే చేపట్టాలి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి 181 సర్వే నెంబర్లో మంగళవారం తాసిల్దార్ బిక్షపతి సర్వేయర్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మల్లంపేట గ్రామానికి చెందిన వ్యక్తులు కాలనీ మీదుగా కాలువ ఉండేదని వచ్చిన ఫిర్యాదులపై వారు స్పందించారు. రెవెన్యూ రికార్డుల్లో ఎటువంటి కాలువ లేదని తేల్చారు.అయితే ఏదైనా సమస్యలుంటే జాయింట్ సర్వే చేపడతామని తాసిల్దార్ సూచించారు. కార్యక్రమంలో సర్వేయర్ రామభద్రం, జర్నలిస్టులు, స్థానికులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రాంత ద్రోహిగా గుర్తిస్తుంది

**– నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి**



నర్సాపూర్ మేజర్ న్యూస్ : నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో గ,నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి గతాన్ని ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఉద్యమాలు చేసి ఎన్నో పోరాటాలు చేసి ఎంతోమంది త్యాగాల ద్వారా సభ్యత్వం లేకపోయినా సునీత రెడ్డిని భుజాలపై గెలిపించుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీది. పదవిని ఆశించి పదవుల కోసం పార్టీ మారిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత రెడ్డి కాంగ్రెస్ పార్టీని చిన్నచూపు చూడడం సరికాదన్నారు.ఎటువంటి పదవులను ఆశించకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిజమైన కాంగ్రెస్ వాదులు నేటికీ కాంగ్రెస్ జెండాను మోస్తున్నారు.స్వలాభం కోసం కాంగ్రెసుకు ద్రోహం చేసిన స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి తెలంగాణ ప్రాంత కాంగ్రెస్ పార్టీ ద్రోహిగా గుర్తిస్తుందన్నారు.పార్టీలో సముచిత స్థానం కల్పించిన తరువాత కాంగ్రెస్ పార్టీని అధోగతి చేసి కార్యకర్తలను మోసం చేసి రాత్రికి రాత్రి ఉడయించిన వ్యక్తి అని ఎద్దేవ చేశారు. నేడు పదవి పొందిన తర్వాత కాంగ్రెస్ పార్టీని చిన్నచూపు చూడడం సరికాదని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ఆగిపోయిన చెక్కులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అందరికీ సమాన న్యాయం జరగాలని ఉద్దేశంతో చెక్కులను విడుదల చేశారు.కౌడిపల్లి మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రోటోకాల్ కి విరుద్ధంగా కాంగ్రెస్ నాయకులను అవమానపరిచే విధంగా నడుచుకోవడం సరికాదన్నారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాల పై మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. పదేళ్లలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం. ఎప్పుడైనా పేద విద్యార్థుల గోస విన్నారా, వసతులు లేకుంటే పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ టీపీసీసీ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి,కరుణాకర్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సుజాత, మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త, మాజీ ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్, లలిత నర్సింగ్, శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేశం,కౌడ్డిపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస రావు, హత్నూర మండల అధ్యక్షుడు క్రిష్ణ, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, హత్నూర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం, రూస్తుంపేట్ ఎంపిటిసి అశోక్, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కానీ రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణ



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రుమాఫీ కానీ రైతుల నుండి దరఖాస్తులను మంగళవారం మండల వ్యవసాయ అధికారి కృష్ణ స్వీకరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రుణమాఫీ కానీ రైతుల వివరాలను.. కుటుంబ సభ్యులతో పాటు వారికి సంబంధించి వివరాలను ప్రత్యేక యాప్ లో పొందుపరిచినట్లు వివరించారు.. వివరాలు అన్నింటిని జిల్లా ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినీత్ మమత తదితరులు రైతులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ సొంత నిధులతో రోడ్డుకు మరమ్మత్తులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పదోవార్డులో వర్షాలతో గుంతల మయంగా మారిన రోడ్డును సొంత నిధులతో వార్డు కౌన్సిలర్ నరసింహారాజు మరమ్మత్తులు చేయించారు. ఇటీవల కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన నరసింహరాజు ప్రజా సమస్యల పరిష్కారంలో అన్ని విధాల అండగా ఉంటానన్నారు. బస్తీలోని రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారి ఇబ్బందులను తొలగించేందుకు సొంత నిధులతో మట్టి పోయించి గుంతలను పూడ్చివేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు రవీందర్ రెడ్డి, బస్తీవాసులు పాల్గొన్నారు.

# పట్టణంలో పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం





సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణలోని ఎంజి బంకెట్ హాల్లో ఈరోజు మంగళవారం నాడు పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య గౌడ్, పట్టణ తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ వైస్ చైర్మన్, పోలీస్ అధికారులు, పలు పార్టీల పట్టణ, మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మున్సిపల్ కౌన్సిల్ మెంబెర్స్ మరియు నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం రాబోవు పండుగలను గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాన్ ఉన్ నబీ పండుగలను శాంతియుత వాతావరణంలో మరియు కులమతాలకు అతీతంగా పండుగలను జరుపుకోవాలని ఆయన అన్నారు.

# పట్టణంలో పలు ప్రాంతాలను పర్యటించిన మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్

మొదటి పేజీ తరువాయి

20 వ వార్డులోని సిద్దార్థ పాఠశాల వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఛాంబర్ నుండి నీరు బయటకు రావడం గమనించి వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మురికి కాలువలో చెత్త,ప్లాస్టిక్ బాటిల్స్,సిల్ట్ వలన నీటి ప్రవాహం ఆగిపోయి నిరు నిలిచిపోయాయని కావున వెంటనే వాటిని తొలగించాలని పారిశుద్ధ సిబ్బందిని ఆదేశించారు. మురికి కాలువకు చుట్టూ ఉన్నటువంటి పిచ్చి మొక్కలను, చీదును తొలగించాలన్నారు. కుశాల్ నగర్ లో గల స్మశానవాటికలో అసంపూర్తిగా ఉన్నటువంటి మూత్రశాల మిగులు పనులను పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. విద్యుత్ దీపాల సమస్య వలన రాత్రి వేళలో ఇబ్బందిగా ఉందని కమిషనర్ దృష్టికి తీసుకురాగా వెంటనే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం బావిస్కాన పూల్ కెనాల్ లో గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రీయాజుద్దిన్ , సాకి ఆనంద్ తో పాటు అధికారులు ఏ ఈ లు,టి పి ఓ లు,సానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పులి మామిడి రాజు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో పెద్దగొల్ల స్వరూప, నాగరాజ్ దంపతుల కుమారుని యొక్క 25 వ జన్మదిన వేడుకలకు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి మాస్టర్ కార్తీక్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తంగడపల్లి మనోహర్ గౌడ్, మునిపల్లి రమేష్, కనిగిరి శంకర్ గౌడ్, పిఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, తాలెల్మ రాము, ఆనంద్, అఖిల్, నరేష్, సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షానికి కూలిన ఇంటి బాధితులను పరామర్శ

## మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు



రామాయపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల వ్యాప్తంగా గత మూడు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో కూలిన ఇంటి బాధితులను మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరామర్శించారు. ఈ రామాయంపేట మేరకు నందిగామ, నార్లాపూర్ కల్వకుంట గ్రామాల్లోని పర్యాటించి భారీ వర్షాలకు కూలిన ఇంటి బాధిత కుటుంబాలను పరామర్శించారు. నందిగామ గ్రామంలో బ్రహ్మచారి ఇంటి వద్ద పూర వీదుల గుండా వచ్చే నీరు చెరువులకు వెళ్ళకుండా ఎన్‌హెచ్ 765 డిజి వలన ఇళ్ల మధ్యలోకి రావడాన్ని పరిశీలించారు. వెంటనే డీఈకి ఫోన్ మాట్లాడి గ్రామంలో ఎవ్వరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా కాల్వలు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం నార్లాపూర్ గ్రామంలో ఈ మధ్య కాలంలో మరణించిన బ్రహ్మం కుటుంబాన్ని పరామర్శించారు. కల్వకుంట గ్రామంలో భారీ వర్షాలకు కూలిన ఇంటి కుటుంబాన్ని పరామర్శించారు. మండలంలోని కాంగ్రెస్ యూత్ నాయకుడు రాంచందర్ నాయక్ స్వంత ఖర్చులతో కొనుగోలు చేసిన టార్పాలిన్ మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు చేతుల మీదుగా వల్లపు మల్లేశం, కంద్లకోయ లక్ష్మి, గుర్రం శ్రీశైలం కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు ఏమి శెట్టి సంతోష్ కుమార్ పంజా మహేందర్ నసీరుద్దీన్ , వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ రవీందర్ రెడ్డి, తీగల రాజేందర్ గౌడ్ అమరసేనారెడ్డి, నర్సింహ్మారెడ్డి, ఆకుల బాలయ్య, భూమా గౌడ్ లక్ష్మణ్ గౌడ్ సులేమాన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వంలో పండుగలు నిర్వహించుకోవాలి

## ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి

## సంగారెడ్డి డిఎస్పి సత్తాయ్య



అందోల్ మేజర్ న్యూస్ : ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి, మీలాద్ -ఉన్ - నబి ఉత్సవాలు జరుపుకోవాలని సంగారెడ్డి డిఎస్పి సత్తాయ్య సూచించారు. సోమవారం జోగిపేట పట్టణంలోని శ్రీ రామ గార్డెన్ హాల్లో శాంతి కమిటీ సమావేశానికి స్థానిక సీఐ అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ భిన్నత్వంలో ఏకత్వంలో పండుగలు నిర్వహించుకోవాలన్నారు.శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవడం మంచి సంస్కృతి అన్నారు.పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున నిఘ సహాయ సహకారాలు అనునిత్యం ఉంటాయన్నారు.గణపతిని ప్రతిష్టించుకునే ఆర్గనైజర్లు కమిటీ మెంబర్లు పోలీసు వారిచే అనుమతి తీసుకోవలని సూచించారు.శాంతిభద్రతలకు భంగం కలిగించని, రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్న ప్రదేశాలలో మాత్రమే వినాయకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు.వినాయక ప్రతిష్ట నుండి నిమజ్జనం పూర్తయ్యేంత వరకూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని మతాల వారు కలసి పండుగ జరుపుకోవడం జోగిపేట పట్టణంలో గొప్ప ఆచారమని తెలిపారు. పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. ఎలక్ట్రిసిటి డిపార్ట్మెంట్ వారి పర్మిషన్ తీసుకుని కరెంటు వాడాలి. వినాయకుని మండపం రోడ్డు ప్రక్కన గాని ఖాళీ స్థలంలో గాని నిర్మించాలన్నారు. విగ్రహం యొక్క స్టేజి కింద ఎలాంటి వస్తువులు ఉంచరాదు. మండపాల వద్ద తగినంత సంఖ్యలో స్థానిక సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లను నియమించి, భక్తులను క్రమబద్ధీకరించే విధంగా చూడలాన్నారు. ఆర్ డి ఓ పాండు మాట్లాడుతూ పండుగ సమయంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నారని, ప్రశాంతమైన వాతావరణంలోనే కుటుంబ సభ్యులతో పండుగ జరుపుకోవాలని, పోకిరి లాంటి వారిని ముందస్తే గుర్తించి వారి నడవడికను ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటున్నామన్నారు. జోగిపేట పట్టణంలో హిందూ ముస్లిం భాయ్ భాయ్ లా ఉంటారని, అలాగే కలిసిమెలిసి పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ తహసిల్దార్ మధుకర్ రెడ్డి, కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, శివశంకర్, రంగా సురేష్, నాని, పట్లోళ్ల రేఖా ప్రవీణ్, లక్ష్మణ్ జోగిపేట ఎస్సై పాండు, మున్సిపల్ కమిషనర్ తిరుపతి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## సిపి అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : వాతావరణ శాఖ ప్రకటించిన ప్రకారం రాబోవు 24 గంటల్లో జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పోలీసు అధికారులు సిబ్బంది తో పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిపి అనురాధ మంగళవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల వాగులు వంకలు నిండి ఉధృతంగా ప్రవహిస్తున్నందున అటువైపు ప్రజలు ప్రయాణికులు వెళ్లకుండా బారికెట్స్ ఏర్పాటు చేసి అనునిత్యం నిఘ ఉంచాలని సూచించారు. నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో మోయ తుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున, మరియు హుస్నాబాద్ నుండి వరంగల్ వెళ్లే రహదారిపై ప్రజలను అప్రమత్తం చేయాలని హుస్నాబాద్ పోలీసులకు సూచించారు. సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమన్వయంతో కలిసి పనిచేయాలని అన్నారు.జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతతో రోడ్లు తెగిపోయిన, ఉదృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు, చెట్లు చెట్ల కొమ్మలు, కట్టెలు, లేదా స్టాపర్స్ పెట్టి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలతో మరియు ప్రజాప్రతినిధుల తో ఫోన్లో మాట్లాడి పరిస్థితి తెలుసుకుని తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పట్టణాలలో గ్రామాలలో మట్టితో కట్టిన పురాతన ఇండ్ల గురించి సమాచారం తెలుసుకుని, ఇండ్లు కూలే ప్రమాదంలో ఉంటే సంబంధిత అధికారుల సహకారంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. వాగులు చెరువులు కుంటలు వర్షపు నీటితో నిండిన క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను కుటుంబ సభ్యులను వాగులు చెరువులు కుంటలను తిలకించేందుకు ఎవరు వెళ్లవద్దని అన్నారు. మత్స్యకారులు కూడా చేపలు పట్టడానికి వెళ్లవద్దని చెప్పారు. నిర్విరామంగా కురిసే వర్షాల కారణంగా విద్యుత్ స్థంబాలకు ఎర్తింగ్ ద్వారా విధ్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం వున్నందున జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా జాగ్రత్తగా వుండాలని, అలాగే విధ్యుత్ సరఫరా లో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని లేదా వరత ఉద్ధృతి ఎక్కువ ఉన్న ప్రదేశాలలో ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్తగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 8712667100 నెంబర్లకు సమాచారం అందించినచొ తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతామని తెలిపారు.

# గుర్రపు సత్తయ్యా సేవలు మరువలేనివని




అందోల్ మేజర్ న్యూస్ : గుర్రపు సత్తయ్యా సేవలు మరువలేనివ్వని అందోల్, జోగిపేట మున్సిపాలిటీ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, చిట్టి బాబు, శివశంకర్ కొనియాడారు. మంగళవారం మాజీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుర్రపు సత్తయ్యా వర్ధంతి వేడుకలను జోగిపేట కాంగ్రెస్ భవన్లో నిర్వహించారు. సత్తయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నో సేవలందించారని, ఆయన లేని లోటు ఎవ్వరు తీర్చలేనిది %హాశ్రీమ్ఖుర్%. ఈ కార్యక్రమంలో రంగ సురేష్, నాని, ప్రవీణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ గొల్ల శరత్ బాబు, తోట్ల రామకృష్ణ, గుర్రపు కృష్ణ, చిట్యాల మధు, ఉలువల రాజు , భాస్కర్, మోదీని రాజు, లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు కూలిన ఇల్లును పరిశీలించిన తాసిల్దారు సురేష్ కుమార్

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామంలో భారీ వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్లను మంగళవారం స్పెషల్ అధికారి స్థానిక తహసిల్దార్ సురేష్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు గ్రామంలో 12 మంది ఇండ్లు కూలిపోయాయన్నారు. ఇంట్లో కూలిపోయిన వారి వివరాలను పై అధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామ కార్యదర్శి ప్రేమలేఖ, గ్రామస్తులు బైండ్ల నందు, కిష్టయ్యా, స్వామి, నర్సింలు, ఎల్లం, రాజేశం,తదితరులు పాల్గొన్నారు.



# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్ర వాల్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని కొండపాక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని , వసతి గృహాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్ర వాల్ మంగళ వారం రోజున ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో ముందుగా పాఠశాలలోని పరిసరాలను, హాస్టల్లోని వంటగదిని, వంట గదిలో నిలో ఉన్న ఆహార పదార్థాలను పరిసరాలను పరిశీలించారు, అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ,అధ్యాపకుల





మరియు విద్యార్థులతో మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న సమయంలో వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల, నీరు కలుషితమై, గ్రామాల్లో రోడ్ల పైన, ఇంటి పరిసరాల్లో పనికిరాని వాడి పడేసిన వస్తువులలో,గుంటలలో నీరు నిలువ ఉండడంతో దోమలు అభివృద్ధి చెందుతాయని,తద్వారా దోమలు ఇంట్లోకి ప్రవేశించి దోమలు కుట్టడం ద్వారా సంక్రమించే (మలేరియా, డెంగ్యూ, చికెన్ గన్యా, ఫైలేరియా, మెదడువాపు, విష జ్వరాలు సంక్రమించే అవకాశం ఉందని పేర్కొన్నారు . కలుషిత నీరు త్రాగడం వల్ల వచ్చే డయేరియా, వాంతులు వచ్చే ప్రమాదం ఉందని,ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వైద్యశాఖను ఉద్దేశించి మాట్లాడుతూ, సిబ్బంది గ్రామాలకు వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలని, జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి రక్త నమూనాలు సేకరించి చికిత్స అందించాలని, మెడికల్ క్యాంపులు ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని, ఆరోగ్య సిబ్బంది మరియు గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో గ్రామాల్లో పారిశుధ్యం, నీటి నిల్వలు, మంచినీటి పైపుల లీకేజీలను గుర్తించి తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు.సీజనల్ వ్యాధుల రాకుండా నివారణ పైన అవగాహన కల్పించే కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బందితో కలిసి పని చేయాలని, ఆరోగ్య సిబ్బంది ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల, ప్రసవించిన తల్లి బిడ్డల ఆరోగ్య విషయాల పైన పోషకాహారం పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆనంద్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్, ఎంపీడీవో, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, వైద్యాధికారి శ్రీధర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి

- డార్మెటరీ ఉరువకుండా రిపేర్ చేయించా.
- పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- క్రమశిక్షణగా చదివి ఉన్నతంగా ఎదగాలి.



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా పరిధిలోని దుబ్బాక మండల కేంద్రంలో కేజీబీవీ ని మంగళ వారం రోజున జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ స్వాతి అధిక వర్షాలతో కురుస్తున్న డార్మెటరీని, అసంపూర్తిగా ఉన్న కాంపౌండ్ వాల్ ను జిల్లా కలెక్టర్ కు చూపించారు. అధిక వర్షాలతో కురుస్తున్న డార్మటరీ ఉరవకుండా రిపేర్ చేయాలని ఈడబ్ల్యూ ఐడిసి ఇఇ ని ఫోన్ ద్వారా ఆదేశించారు. అదేవిధంగా 67 లక్షల రూపాయలతో రెండు అదనపు డార్మెటరీ రూమ్స్, విద్యుత్, ప్లంబింగ్ వర్క్స్, టాయిలెట్స్ నిర్మాణం కోసం టెండర్స్ పిలవడం జరిగిందని త్వరలోనే ఆ పనులు పూర్తి చేస్తామని అన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఉన్న భూ సమస్యను పరిష్కరించాలని తాసిల్దార్ వెంకటరెడ్డిని ఆదేశించారు

10 వ తరగతి లో విద్యార్థులకు గణిత శాస్త్రంను సులభంగా నేర్చుకోవడం పై కాసేపు మెలకులను నేర్పారు. క్రమశిక్షణగా చదివి ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ను విజిట్ చేసి డార్మెటరీ మరియు స్కూల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విమల రెడ్డి డార్మెటరీ లో అసంపూర్తిగా నిర్మాణం పూర్తయిన అదనపు డార్మటరీ రూములను పూర్తి చేయాలని, అదనపు క్లాస్ రూమ్లు, మరుగుదొడ్లు నిర్మించాలని కలెక్టర్ ను కోరగా ఇంజనీరింగ్ అధికారులను పంపించి ఎస్టిమేట్ వేసి వాటి నిర్మాణాన్ని చర్యలు తీసుకుంటానని అన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ సందేహాలను నివృత్తి చేసుకుంటూ అన్ని సబ్జెక్టులలో మంచిగా చదవాలని, అన్ని కాంపిటీషన్లో తప్పనిసరిగా పాల్గొనాలని, విద్యాలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇదే ఆవరణలో ఉన్న ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ హాస్టల్ భవనంలో ఉన్న సమస్యలను ఇంజనీరింగ్ శాఖ ద్వారా పరిష్కరిస్తానని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట తాసిల్దార్ వెంకట్ రెడ్డి, ఎంఇఓ ప్రభుదాస్, ఎంపీడీవో, ఎంపీఓ తదితరులు ఉన్నారు.

# పొంగిపొర్లిన చెరువులు, కుంటలు

పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : పేట మండలంలో కురిసిన భారీ వర్షానికి మంగళవారం ఉదయం వరకు 88 మి.మీల పర్షపాతం నమోదుకావడంతో పలు చెరువులు, కుంటలు పొంగిపొరాయి. గత రెండు రోజుల నుంచి కురిసిన వర్షాలకు మత్తడి దూకి ప్రవహిస్తున్నాయి. చెరువు పొంగిపొర్లడంతో పలు పంట పొలాలు నీట మునిగాయి. పత్తి పంటకు నీరు పట్టిందని పలు గ్రామాల రైతులు వాపోయారు. తహసీల్దార్ గ్రేస్బయి, ఆర్ ఐ శరణప్ప పలు గ్రామాల్లో



పర్యటించి కూలిన ఇళ్ల వివరాలను సేకరించి గ్రామస్థులను అప్రమత్తం చేశారు.

## భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఖేడ్ నియోజకవర్గంలోని

# నల్లవాగు ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల్ పరిధిలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలోనే అతి పెద్ద ప్రాజెక్టు అయినా నల్ల వాగును మంగళవారం సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రాజెక్టును సందర్శించి నల్లావాగు ప్రాజెక్టు ఫుల్ ట్యాంక్ ఏదయితో ఉందో దాన్ని మెయింటెయిన్ చేసుకుంటూ నీటిని వృథా కానీవ్వకుండ ప్రాజెక్టు దిగువన ఉన్న కల్హేర్ మండలంలోని నీ పలు గ్రామాల చెరువులకు రైట్ కెనాల్ ద్వారా నీటిని విడుద చేయలని ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి చెప్పడం జరిగింది సందర్శన అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖమ్మం మరియు వరంగల్ నల్గొండ మరియు ఇతర జిల్లాలలో కురుస్తున్న భారీ వర్షల కారణంగా రైతులకు మరియు ప్రజలకు ఎంతో నష్టం కలిగింది కానీ మా ప్రభుత్వం మరియు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నష్టం జరిగిన వారికి తప్పకుండా అండగా ఉండి వారికి న్యాయం చేస్తారు మరియు మన సంగారెడ్డిలో మాత్రం తక్కువ వర్షపాతం ఉండడం వలన మనకు ఎక్కువగా నష్టం జగలేదు మన నల్లవాగు ప్రాజెక్టు కూడా కురుస్తున్న ఈ వర్షాలకు నిండుకుండల మారడం వలన ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారు అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు నారాయణఖేడ్ ఆర్డిఓ మరియు సిర్గాపూర్ మండల్ ఎమ్మార్వో మరియు చుట్టుపక్కల గ్రామాల రైతులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# అకాల వర్షాలతో కూలిన ఇంటిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మండల్ సీతారాం తండా గ్రామపంచాయతీ పరిధిలోని జాదవ్ నారాయణ ఇల్లు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు నేల కూలిపోవడంతో ఈ విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మంగళవారం అక్కడికి చేరుకొని కూలిన ఇంటిని పరిశీలించి నారాయణ కి నిత్యవసర సరుకులు కొనుక్కోవడానికి ఆర్థిక సహాయం చేశారు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే ఎంపీ వర్షాలతో నష్టపోయిన వారిని పరిశీలించి తక్షణమే వారికి ప్రభుత్వం నుండి సహాయం చేసే విధంగా చూడాలని వారికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ సర్పంచ్ సంగప్ప నాయకులు శంకర్ నాయక్ పిరప్ప రామ్ గోండ హరి సింగ్ రావణ్ సీతారాం తదితరులు పాల్గొన్నారు



# నాసిరకంగా అందుగుల రైతువేదిక నిర్మాణం

- ఆదరబాదర పైకప్పు పనులు పూర్తిచేసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్
- రూ.22 లక్షల నిధులతో నిర్మించినా.. రైతులకు ఉపయోగపడని వైనం
- ఈదురుగాలులకు పైకప్పు రేకులు ఊడిపడి రెండు నెలలు గడుస్తున్నా..పట్టించుకోని తీరు
- చేసేది లేక గ్రామపంచాయతిలోనే రైతులకు సేవలందిస్తున్న ఏఇఓ
- ఈనెల 5న అందుగులలో రైతురుణమాఫీపై స్పెషల్ డ్రైవ్






మాడ్గుల, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 03): రైతులకు వ్యవసాయశాఖ సేవలను చేరువచేసేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మాడ్గుల మండలంలో వ్యవసాయ క్లస్టర్లలో 7 రైతువేదికలు నిర్మించారు. వ్యవసాయశాఖ, జాతీయ ఉపాధిహామి పథకం సంయుక్త నిధులు సుమారు 22 లక్షల రూపాయలతో పూర్తిచేసిన ఈ రైతువేదికల్లో అందుగుల గ్రామంలో నిర్మించిన రైతువేదిక భవనం గోడలతో పాటు పైకప్పు సైతం నాసిరకంగా నిర్మించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలోని మాడ్గుల, కొల్కులపల్లి , నాగిల్ల, కలకొండ, ఇర్విన్, బ్రాహ్మణపల్లి వ్యవసాయ క్లస్టర్లలో నిర్మించిన రైతువేదికలు బాగానే ఉన్నా... ఒక్క అందుగుల రైతువేదికను మాత్రం సదరు నిర్మాణ కాంట్రాక్టర్ ఆదర బాదరగా పూర్తిచేసి బిల్లులు తీసుకొని చేతులు దులుపుకోవడంతో చిన్నపాటి ఈదురుగాలులకే తమ గ్రామ రైతువేదిక పైకప్పు రేకులు ఎగిరి కిందపడ్డాయని స్థానికులు విమర్శిస్తున్నారు. దీంతో రైతులకు వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు అందించాల్సిన క్లస్టర్ ఏఈఓలు గత రెండునెలలుగా దెబ్బతిన్న రైతువేదిక నుండి కాకుండ స్థానిక గ్రామపంచాయతి కార్యాలయంలోనే అందుబాటులో ఉంటున్నారు. రైతువేదిక పైకప్పు దెబ్బతిని రెండు నెలలుగా ఇటు ఏఈఓలు, అటు క్లస్టర్ పరిధిలోని వివధ గ్రామాలు, తాండాల రైతులు ఇబ్బందులు పడుతున్నా నిర్మాణ కాంట్రాక్టర్‌చే తిరిగి మరమ్మత్తులు చేయించడంలో సంబంధితశాఖ అధికారులు ఉదాసీనతగా వ్యవహరిస్తున్నట్లు అందుగులతో పాటు క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాలు, తాండాల రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈదురుగాలులకు దెబ్బతిన్న అందుగుల రైతువేదిక పైకప్పుతో పాటు గోడలకు వెంటనే మరమ్మత్తు చేపట్టి రైతులకు అందుబాటులోకి తెచ్చేలా వ్యవసాయశాఖ జిల్లా ఉన్నతాధికారులు చొరవచూపాలని స్థానికులు కోరుతున్నారు.



**వెంటనే మరమ్మత్తు చర్యలు చేపట్టేలా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం : కొప్పుల శేఖర్‌గౌడ్ – కాంగ్రెస్ నేత, అందుగుల**

మాడ్గుల మండలంలోని 7 క్లస్టర్లలో 6 రైతువేదికలు బాగానే ఉన్నప్పటికి అందుగుల గ్రామంలో రైతువేదిక నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యతాప్రమాణాలు పాటించకపోవడం వల్లనే భవన పైకప్పు రేకులు ఈదురుగాలులకు ఎగిరిపడ్డాయి. పైకప్పు రేకులు కిందపడి నెలలు గడుస్తున్నా నేటికి నిర్మాణ కాంట్రాక్టర్ మరమ్మత్తు చర్యలు ఎందుకు చేపట్టడం లేదో అర్థం కావడం లేదు. మారుమూల గ్రామీణ రైతుల సమస్యలను పరిష్కరించడంలో అధికారయంత్రాంగం సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. దెబ్బతిన్న రైతువేదిక భవన పైకప్పుకు మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తేవాలని సంబంధితశాఖ అధికారులకు పలుమార్లు విన్నపిస్తున్నా అదిగో.. ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారు. వెంటనే రైతువేదికను వినియోగంలోకి తెచ్చేలా మరమ్మత్తు పనులు పూర్తిచేయించని పక్షంలో రైతులు, గ్రామస్థులతో కలిసి సమస్యను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్తాం

**జిల్లా వ్యవసాయాధికారికి నివేదించి మరమ్మత్తుకు చర్యలు చేపడ్తాం**

**అరుణకుమారి – మాడ్గుల వ్యవసాయాధికారిణి**



మాడ్గుల మండల వ్యవసాయాధికారిణిగా తాను ఇటీవలే బాధ్యతలు చేపట్టాను. అందుగుల రైతువేదిక పైకప్పు ధ్వంసమై రేకులు ఎగిరిపడ్డ విషయం స్థానికులు తన దృష్టికి తేవడం జరిగింది. రెండు రోజుల్లో రైతు రుణమాఫీ స్పెషల్ డ్రైవ్ ముగిసిన వెంటనే సమస్యను జిల్లా వ్యవసాయాధికారికి నివేదించి పైకప్పు రేకుల మరమ్మత్తుకు చర్యలు చేపడ్తాం.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.వెంకటేశ్వర రావు – షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ**



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03) : సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.వెంకటేశ్వర రావు అన్నారు. మంగళవారం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను ఆయన పరామర్శించి వారి ఆర్యోగ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన అన్నారు. దోమల, ఈగల ఉత్పత్తిని తగ్గించడానికి ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకుండా ఉంచుకోవాలని, ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్‌ల పరీక్షలకు సంబంధించి కిట్లు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. షాద్‌నగర్ డివిజన్‌లో మొత్తం తొమ్మిది డెంగ్యూ కేసులు నమోదైనట్లు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన రక్త పరీక్షలు చేయించాలని, వారికి సరైన మందులు అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీడిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సూరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ కె.శ్రీనివాసులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పదవులున్నా.. లేకున్నా నిరంతరం ప్రజలతోనే : కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03): పదవులున్నా లేకున్నా నిరంతరం ప్రజలతోనే ఉంటానని కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. గత మూడురోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో ప్రజలకు అంటువ్యాధులు ధరిచేరే ప్రమాదమున్నందున గ్రామంలోని అన్ని వార్డులల్లో తిరిగి ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు ఆయన వివరించారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు కడ్తాల్ మండల కేంద్రంలోని కాలనీలలో మంగళవారం పారిశుధ్య సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ చల్లే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వార్డులలో ప్రజలను అప్రమత్తం చేస్తూ మాజీ సర్పంచ్ పారిశుధ్య కార్మికుల వద్దకు చేరుకొని ప్రజారోగ్యానికి వారు చేస్తున్న కృషిని అభినందించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి పంచాయతీ సిబ్బంది విధి నిర్వాహణలో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతూ ఎలాంటి అసౌకర్యం కలగకుండా కృషిచేస్తున్నట్లు వివరించారు. ప్రజలు కూడ తమ ఇండ్ల పరిసరాలను శుభ్రంగా వుంచుకోవడంతో పాటు ఇంటి ఆవరణలో వర్షపు నీరు నిల్వకుండ జాగ్రత్తలు పాటించి దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చొరవ

**– నార్సింగి మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03) : నార్సింగి మున్సిపాలిటీలో సీజనల్ వ్యాధులను తరిమికొట్టేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య శాఖ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్‌చైర్మెన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో సీజనల్ వ్యాధులను తరిమికొట్టడం ఖాయమన్నారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎవరికైనా సీజనల్ వ్యాధులు సోకితే మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మున్సిపల్, వైద్యాధికారులు సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ యోగేష్, మెడికల్ ఆఫీసర్, సిహెచ్ఓ, హెచ్ఓ, బీహెచ్ఎన్, హెల్త్ సూపర్ వైజర్లు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, జవాన్లు తదిత రులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహం మాయం

**– నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసిన దుడ్డు ఆకాష్**





గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03) : దేవాలయంలో ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహం దొంగతనానికి గురైన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలోని కట్టమైసమ్మ ఆలయంలో కొలువుదీరిన అమ్మవారి విగ్రహం సోమవారం సాయంత్రం నుంచి కనిపించడం లేదు. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహాన్ని ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుడ్డు ఆకాష్ ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం నార్సింగి ఇన్‌స్పెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దేవాలయం సమీపంలో స్థానికులు ఆందోళన చేపట్టారు. అనంతరం దుడ్డు ఆకాష్ మాట్లాడుతూ.. దొంగతనానికి పాల్పడిన వారిని వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరామన్నారు.

## యువజన సంఘాలు సామాజిక సేవలో పాల్గొనాలి

★వివేకనంద యువజన సంఘం ఆత్మీయ సమ్మేళనం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 03): యువజన సంఘాలు సామాజిక సేవలో పాల్గొనాలని యువజన సంఘం పూర్వపు అధ్యక్షులు అమరవాది కృష్ణ గుప్త, ఎల్మటి దేవేందర్‌రెడ్డిలు అన్నారు. కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామంలో వివేకనంద యువజన సంఘం ఏర్పాటు చేసి 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ప్రస్తుత అధ్యక్షులు కళ్లెం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో యువజన సంఘం సభ్యులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం పూర్వపు అధ్యక్షులు మాట్లాడుతూ... నాడు సంఘం ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని నాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. మునుముందు యువ త ఐకమత్యంతో సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పూర్వపు అధ్యక్షులు టంకరి శేఖర్‌రెడ్డి, కళ్ళెం రాజేందర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, కొంతం మోహన్ రెడ్డి, కంటరి మోహన్‌రెడ్డి, జిట్ట రవిందర్‌రెడ్డి, సురసాని లక్ష్మారెడ్డి, కళ్లెం రవికాంత్‌రెడ్డి, కొంతం జంగారెడ్డి, సురసాని భూమిరెడ్డి, కళ్లెం సుధాకర్‌రెడ్డి, కళ్లెం చెన్నారెడ్డి, రామ్‌రెడ్డి, సురసాని రవిందర్‌రెడ్డి, కొలను విఘ్నేశ్వర్‌రెడ్డి, సామల దయాకర్‌రెడ్డి, కార్యక్రమంలో జిట్ట రాజేందర్‌రెడ్డి, ఎల్మటి జగన్‌రెడ్డి, కళ్లెం సురేందర్‌రెడ్డి, అమరవాది మనోహర్, శ్రీనివాస్, జాపాల రామ్‌చందర్, కటిక అరుణ్ లాల్, ఎల్మటి అశోక్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లోని 28 గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో విలీనం

● ఆర్డినెన్సు జారీ చేసిన ప్రభుత్వం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03): మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలోని 28 గ్రామ పంచాయతీలను వాటి సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి ఈ నెల 2న (సెప్టెంబర్ 2న ) ఆర్డినెన్సును తీసుకువచ్చింది. జిల్లా అధికారుల ప్రతిపాదనలు, కాబినెట్ సబ్ కమిటీ సూచనల మేరకు, అలాగే, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలు తీసుకున్న తీసుకున్న తర్వాతనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది.

**గ్రేటర్ పరిధిని విస్తరించే క్రమంలో:**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిని ఔటర్ రింగురోడ్డు పరిధి వరకు అలాగే దానిని ఆనుకుని ఉన్న గ్రామాలను జిహెచ్ఎంసి లో విలీనం చేయాలని ప్రభుత్వం కొన్ని రోజులుగా సమాలోచనలు చేస్తున్న విషయం తెలిసిందే.. నగర శివారు ప్రాంతంలో వేగవంతంగా జరుగుతున్న అభివృద్ధికి అనుగుణంగా, తగిన పరిపాలనా నిర్మాణం, పట్టణ పరిపాలన సరళిని సూచించే క్రమంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.

**మేడ్చల్ జిల్లాలో మిగిలేవి 33 గ్రామాలే:**

ప్రభుత్వ నిర్ణయంతో మే డ్చల్ జిల్లాలోని 61 గ్రామ పంచాయతీలలో 28 గ్రామాలు సమీప మున్సిపాలిటీల్లో విలీనం కానున్నాయి. దీనితో, ఇంకా 33 గ్రామాలు మాత్రమే జిల్లాలో మిగిలి పోతున్నాయి.

**మున్సిపాలిటీల్లో విలీన మౌతున్న గ్రామాల వివరాలు:**

జిల్లాలోని వివిధ మున్సిపాలిటీల్లో విలీనమౌతున్న గ్రామ పంచాయతీల వివరాలు ఇలా ఉన్నాయి.

**మేడ్చల్ మునిసిపాలిటీ :** మేడ్చల్ మండలంలోని పూడూరు, రాయిలాపూర్ గ్రామాలున్నాయి.

**దమ్మాయిగూడ మున్సిపాలిటీలో:** దమ్మాయి గూడ మున్సిపాలిటీలో కీసర, యాద్గార్‌పల్లి, అంకిరెడ్డి పల్లి, చీర్యాల, నర్సంపల్లి, తిమ్మాయపల్లి గ్రామాలు కలుస్తున్నాయి.

**నాగారం మున్సిపాలిటీలో:** నాగారం మున్సిపల్ లో బోగారం, గోధుమ కుంట, కరీం గూడ, రాంపల్లి దాయార గ్రామాలు కలుస్తున్నాయి.

**ఘట్కేసర మున్సిపాలిటీలో :** ఘట్కేసర్ మున్సిపాలిటీలో అంకుషాపూర్, ఔషాపూర్, మధారం, ఏదులాబాద్, ఘనపూర్, మర్పల్లి గూడ గ్రామాలు కలుస్తున్నాయి.

**గుండ్ల పోచం పల్లిలో:** అలాగే, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో మునీరాబాద్, గౌడ వెల్లి గ్రామాలు కలుస్తున్నాయి.

**తూముకుంట మున్సిపాలిటీలో :** అదేవిధంగా, తూముకుంట మున్సిపాలిటీలో శామీర్ పేట మండలంలోని శామీర్ పేట, బాబగూడా, బొమ్మరాసి పేట గ్రామాలు కలుస్తున్నాయి.

**జిల్లాలో మిగిలేవి 33 గ్రామాలే :** జిల్లాలో మొత్తం 61 గ్రామ పంచాయతీలున్నాయి. ఇందులో, 28 గ్రామాలు మున్సిపాలిటీల్లో కలుస్తున్నాయి. దీనితో జిల్లాలో ఇంకా 33 గ్రామాలు మాత్రమే మిగిలి పోతున్నాయి. ఇందులో, మూడు చింతలపల్లి మండలంలో గ్రామాలు, శామీర్ పేట మండలంలో ....గ్రామాలు, మేడ్చల్ మండలంలో ...గ్రామాలు, కీసర మండలంలో ....గ్రామాలు ఉన్నాయి.

# నూతన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికై భూమి సర్వే



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03): పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికై భూమి సర్వే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పురుషోత్తం, గిర్దావరి సుదర్శన్, విద్యుత్ శాఖ ఏఈ కిషోర్,సర్వేయర్ ప్రవీణ్ కుమార్, అటవీ శాఖ అధికారి భీమ్లా నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేషారెడ్డి, మాజీ ఎంపీటీసీ లావణ్య నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ సత్యమ్మ నర్సింలు, కృష్ణారెడ్డి, నీరటి శేఖర్, శివకుమార్ గౌడ్,గోపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

# జుంటుపల్లిలో భక్తి శ్రద్ధలతో శ్రావణమాసం ముగింపు



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03): మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మాసం ముగింపు ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు అన్నదానం నిర్వహించారు. పూజారి తమ్మలి అశోక్,స్వామివారి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు,ఈ కార్యక్రమంలో కోయిలకొండ భీములు, నారాయణరెడ్డి ,శరణయ్యగౌడ్ శాంతప్ప,బైలి రాములు కాలనీ పెద్దలు కలిసి భజన సంకీర్తనలు వైభవంగా నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.



# కులమతాలకు అతీతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

● గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

● కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ విఠల్‌రెడ్డి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03): కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 33 గ్రామ పంచాయతీల ప్రజా ప్రతినిధులు యువకులు, గణేష్ మండపాల అధ్యక్షులు కార్యదర్శిలతో శాంతి సమావేశం మంగళవారం కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విఠల్ రెడ్డి మాట్లాడుతూ.. గణేష్ మండపాల ఏర్పాటుకు పోలీసుల నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆన్లైన్ ద్వారానైనా తీసుకోవాలని పేర్కొన్నారు. అంతే కాకుండా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలతోటి చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో వినాయకులను నిలబెడుతున్న స్థలాన్ని మరియు వారి యొక్క వివరాల ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ తీసుకునే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. డీజే సౌండ్‌కు అనుమతులు లేవని ఎవరైనా రూల్స్‌కు విరుద్ధంగా కొనసాగించిన వారిపై శాఖపరమైన చర్యలు తీసు కోవడం జరుగుతుందని సూచించారు. గ్రామంలో ఉన్న ప్రజాప్రతినిధులు పెద్దలు యువకులకు గణేష్ మండపాలు నిర్వహిస్తున్న వారికి సహాయక సహకారాలు అందించాలని సూచించారు. తాండూరు మండల ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు యువకులు యువత పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03): మండలం పరిధిలోని చెన్నారం గ్రామానికి చెందిన యాల్ల జ్యోతి అనారోగ్యంతో మృతి విషయం తెలుసుకొని తాండూర్ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు భీంసెట్టి అనిల్ కుమార్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి గ్రామస్తులు చెన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.మల్లయ్య సాయం అందించారు. ఈ కార్యక్రమంలో చెన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.మల్లయ్య వడ్ల పెద్ద నర్సిములు చారి, నాయకులు పకీరప్ప భీమప్ప నరసింహ తదితరులు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.

# ఐక్యత, సోదర భావంతో పండగలు జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై జీవీ.సత్యనారాయణ

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 3): మతసామరస్యాన్ని కాపాడుతూ ఐక్యత, సోదరభావంతో ప్రజలు పండగలు జరుపుకోవాలని కొడంగల్ ఎస్సై జీవీ.సత్యనారాయణ, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ అన్నారు. మంగళవారం కొడంగల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో వినాయక ఉత్సవ కమిటీ నాయకులు, నిర్వాహకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో శాంతి సమావేశం నిర్వహించారు. వినాయక చవితిని పురస్కరించుకొని వినాయక ఉత్సవ కమిటీ నాయకులు, నిర్వాహకులు పోలీసులు సూచించిన సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

వినాయక మండపాల నిర్వాహణకు వివరాలు తెలియజేయాలన్నారు. వినాయకుడిని ఏర్పాటు చేసే స్థలం, నిమజ్జన తేదీ, ఉత్సవ కమిటీ వివరాలను అందజేయాలని పేర్కొన్నారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. నిమజ్జన ఊరేగింపులో డీజేలకు అనుమతులు లేవన్నారు. మండలంలోని అన్నీ గ్రామాల ప్రజలు వినాయక ఉత్సవాలకు సహకరించాలని కోరారు. మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, రాజకీయ పార్టీల నాయకులు కె.చంద్రప్ప, ఎస్.బీ.గుల్షన్, నయీమ్, ఆసిఫ్‌ఖాన్, హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్, విద్యుత్, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

# మద్యం సేవించి మామపై హత్య యత్నం

కీసర,మేజర్ న్యూస్:

మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి పిల్లనిచ్చిన మామతో గొడవపడి హత్య యత్నం చేశాడు. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి సిఐ వెంకటయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...దమ్మాయిగూడ మున్సిపల్ కుందన్ పల్లి రామలింగేశ్వర కాలనీకి చెందిన పత్తి యాదగిరి సోమవారం రాత్రి తాగి ఉన్నాడు. రాత్రి 10:30 గంటల సమయంలో యాదగిరి తగిన మైకంలో నాగారంలోని తన మామ అశోక్ నివాసానికి వెళ్ళాడు. తగిన మైకంలో మామతో ఇప్పుడు ఎలాగైనా కట్నం డబ్బులు ఇవ్వాలని అశోక్ తో గొడవపడాడు. ఆనంతతం తనతో వెంట తెచ్చుకున్న పదునైన కట్టర్ తో అశోక్ పై దాడి చేసి కడుపులో పొడిచాడు. విషయం తెలుసుకున్న కీసర పోలీసులు సంఘటన స్థలం పరిశీలించి హత్య యత్నంకు ప్రయత్నం చేసిన పత్తి యాదగిరి పై అటెంటు మర్డర్ కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు.

# మేకల దొంగతనాలను ఛేదించిన పేట పోలీసులు

**ఆరుగురిని కోర్టు ముందు హాజరు పరిచిన పోలీసులు.**
**అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి.**




పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : మూడు జిల్లాలలో భారీ ఎత్తున మేకల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి తెలిపారు. పెద్దశంకర్ పేటలోని పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు.. మూడు జిల్లాలలో మొత్తం 16 దొంగతనాలు చేసి దాదాపు 100కు పైగా మేకలను దొంగలించిన వారిని అరెస్ట్ చేసి వారి నుండి 4 ,71,000 వేల నగదును.. 9 మేకలను స్వాధీనం చేసుకొని ఆరుగురిని కోర్టు ముందు హాజరు పర్చి నట్లు ఆమె వివరించారు ఈ కేసులో మొత్తం 11 మంది కలిసి చేయడం జరిగిందని అందులో ఆరుగురిని పట్టుకొని కోర్టులో హాజరు పరచడం జరిగిందని మిగిలిన 5 మంది పరారీలో ఉన్నట్లు ఆమె వివరించారు.. నిందితులు దొంగలించిన మేకలను అమ్మిన డబ్బులతో ఎవరికి అనుమానం రాకుండా వాటిని అమ్మి సొంతంగా వాహనాలు కొనుక్కోవాలని ఉద్దేశంతో ఉన్న సందర్భంలో పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.. దొంగతనాలకు పాల్పడిన రెండు వాహనాలను కూడా పోలీసులు అదుపులో తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.. ఈ కేసులో గడి పెద్దాపూర్ గ్రామానికి చెందిన అనిల్ కుమార్.. ఎరుకల అనిల్.. ఎరుకల గోపాల్.. ముసలాపూర్ గ్రామానికి చెందిన చిన్న కటికే ఖదీర్ పాషా.. ఇప్ప మహేందర్.. సంగారెడ్డికి చెందిన మహమ్మద్ షాహిద్ లను అరెస్ట్ చేసి కోట్లు హాజరు పరిచినట్లు వివరించారు. ఈ సమావేశంలో పేట ఎస్సై శంకర్. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# రుణమాఫీకి కుటుంబ సభ్యుల నిర్ధారణ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిదిలోని నస్కల్ గ్రామంలో మంగళవారం నాడు రుణమాఫీకి కుటుంబ సభ్యుల నిర్ధారణకు ధరాఖాస్తులు తీసుకుంటున్నట్లు మండల వ్యవసాయ అదికారి సోమలింగారెడ్డి పేర్కోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 2 లక్షల రుణమాఫీ చేయడానికి రేషన్ కార్డు లేని వారి వద్ద నుంచి కుటుంబ సభ్యుల ఆదార్ కార్డు,బ్యాంక్ అకౌంట్, పట్టా పుస్తకాలతో కుటుంబ సభ్యుల నిర్ధారణకు ధరాఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యసాయ విస్తరణాదికారులు శ్రీలత, రాజు, మౌనిక, గ్రామా రైతులు దుబాసి నర్సింలు బోర్ర బుదయ్య శ్రీనివాస్ రెడ్డి పోలు శ్రీనివాస్ కొమ్మాట దేవరాజు రాజు యాదవ్ నీరుటి నారాయణ తదితరులు పాల్గోన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలి

**ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి**

**ఎస్సై శ్రీనివాస్ గౌడ్**



పాపన్నపేట మేజర్ న్యూస్: : ప్రజలు ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గణేష్ ఉత్సవాల నేపథ్యంలో మంగళవారం పాపన్నపేటలోని మంజీరా గార్డెన్స్ లో నిర్వాహకులతో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ...ప్రజలకు ఇబ్బందులు లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.మండపాల ఏర్పాటుకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.నిమర్జన సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మండపాల వద్ద రాత్రివేళ కాపాల ఉండాలని చెప్పారు.భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సంగన్న, సిబ్బంది బస్వరాజ్, దుర్గాప్రసాద్, నానుసింగ్, ప్రవీణ్, శివ, తోపాటు ఆయా గ్రామాల వినాయక చవితి మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నేటి దినపత్రిక కథనానికి స్పందన

## విరిగి పడిన చెట్టు తొలగింపు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గండిగూడెం బొల్లారం రహదారి పక్కన చెట్టు విరిగిన నేపథ్యంలో మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. వెంటనే రంగంలోకి దిగిన మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ సిబ్బందితో విరిగిన చెట్టును రోడ్డుపై నుంచి తొలగించారు. దీంతో ప్రజల రాకపోకల ఇబ్బందులు తీరాయి. వర్షాకాలంలో కాస్త అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలను కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు స్థానికులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న కుంటలు.. చెరువులు.. పలు గ్రామాల్లో కూలిన గృహాలు.



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పెద్ద శంకరంపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లోని కుంటలు చెరువులు పొంగిపొర్లుతున్నాయి.. మండల పరిధిలోని రామోజీ పల్లి.. శంకరంపేట.. మక్త లక్ష్మాపూర్ తిరుమలపూర్ తదితర చెరువులు అలుగు పడడంతో పొంగి పొర్లుతున్నాయి.. పేట మండల పరిధిలోని పెద్ద శంకరంపేట .. బూరుగుపల్లి.. గొట్టిముక్కుల.. మల్కాపూర్ .. జి వెంకటాపూర్. రామోజీ పల్లి . టింకటి.. జి వెంకటాపూర్.. వీరోజిపల్లి తాండ తదితరు గ్రామాలలో భారీ వర్షాలకు పలు గృహాలు కూలిపోయాయి.. తిరుమలాపూర్ చెరువు వద్ద అలుగు పారడంతో పేట తాసిల్దార్ గ్రేసీ బాయ్.. ఎస్సై శంకర్. ఆర్ ఐ శరణప్ప.. తదితర అధికారులు పరిశీలించి ప్రజలకు పలు సూచనలు చేశారు.. భారీ వర్షాల దృష్ట ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు పేర్కొంటున్నారు..

## ఇంటి యజమానికి నోటీసులు అందజేత



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ నగర్ లో శిథిలావస్థకు చేరిన ఇండ్లను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు గుర్తించి నోటీసులు అందించారు. భారీ వర్షాల కారణంగా వెంటనే ఇంటిని ఖాళీ చేయాలని( 12-67 )ఇంటి యజమాని బన్సీలాల్ కు టౌన్ ప్లానింగ్ సిబ్బంది నవీన్ సూచిస్తూ నోటీసులు అందజేశారు. వెంటనే ఇంట్లో ఉన్న ఎనిమిది కుటుంబాలను వేరే చోటికి తరలించాలని యజమానికి సూచించారు. ఎక్కడైతే పూర్తిగా శిథిలావస్థలో ఉన్న గృహాలు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని వాటిపై కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు అధికారులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని, పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, ఆర్. సి. పురం వారు రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూల, సహజ రంగులు ఉపయోగించి తయారు చేసిన మట్టి విగ్రహాలని పూజించాలి అన్నారు. మట్టి గణపతే మహాగణపతి అని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్, పర్యావరణ శాస్త్రవేత్త, కాలుష్య నియంత్రణ మండలి, ఆర్.సి. పురం తదితరులు పాల్గొన్నారు.